---

ఏ కులజుడేమి యెవ్వడైననేమి ఆకడ నాతడె హరినెరిగినవాడు ||2||

పరగిన సత్యసంపన్నుడైన వాడే పరనిందసేయ దత్పరుడు గాని వాడు
అరుదైన భూతదయానిధి యగువాడే పరులుదానే యని భావించువాడు
ఏ కులజుడేమి యెవ్వడైననేమి ఆకడ నాతడె హరినెరిగినవాడు

నిర్మలుడై యాత్మనియతి గలుగువాడే ||2||
ధర్మతత్పరబుద్ధి దలిగిన వాడు కర్మమార్గములు తడవనివాడే
మర్మమై హరిభక్తి మరవనివాడు
మరవనివాడు ఏ కులజుడేమి యెవ్వడైననేమి ఆకడ నాతడె హరినెరిగినవాడు

జగతి పై హితముగా జరియించువాడే ||2|| పగలేక మతిలోన బ్రతికినవాడు
తెగిసకలమునాత్మ తెలిసినవాడే ||2|| తగిలి వెంకటేశు దాసుడయినవాడు
ఏ కులజుడేమి యెవ్వడైననేమి ఆకడ నాతడె హరినెరిగినవాడు
హరినెరిగినవాడు హరీ..హరీ..హరీ.. హరినెరిగినవాడు

www.telugulyrics.org



Contributed By: Narayana Swamy